మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 30 అక్టోబరు 2024



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

# దేశానికే మోడల్‌గా నిలుస్తుంది

## - తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, మల్లు బట్టి విక్రమార్క, వివిధ జిల్లాల నుండి రాష్ట్ర మంత్రులు, హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నత స్థాయి అధికారులతో కలిసి సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, కుల, ఉద్యోగ వివరాల స్థితిగతుల సేకరణకు, జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నాగర్కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, కుల, ఉద్యోగ వివరాల స్థితిగతుల సేకరణకు నిర్వహిస్తున్న సర్వే దేశ చరిత్రలో నిలిచే విధంగా, దేశంలోనే ప్రప్రథమంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ఈ సర్వే దేశానికే ఆదర్శం కాబోతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ అత్యంత


మిగతా 2లో

# ఎడ్యుకేషనల్ హబ్‌గా మహబూబ్‌నగర్

- 9 నెలల శ్రమతోనే పాలమూరుకు ఇంజనీరింగ్, లా కళాశాల సాధ్యమైంది
- వచ్చే అకాడమిక్ ఇయర్‌లో తరగతులు ప్రారంభం
- ముఖ్యమంత్రి చేతుల మీదుగా త్వరలో ఇంజనీరింగ్, లా కళాశాలలకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఎడ్యుకేషనల్ హబ్‌గా మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంఇఓ కార్యాలయం లో జరిగిన ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు కళాశాలల యాజమాన్యాల తో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సియం నియోజకవర్గంలో ఐటిఐ కళాశాలను అప్ గ్రేడ్ చేసి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసుకున్నామని, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఇప్పుడు పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్, లా కళాశాల ఏర్పాటు కోసం అనుమతి ఇచ్చారని అందుకు ముఖ్యమంత్రికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాలమూరు విశ్వవిద్యాలయానికి యూజిసి ఫండ్ నుంచి 100 కోట్ల రూపాయలను తెచ్చుటలో మేము పూర్తి స్థాయిలో ఎఫర్ట్స్ పెట్టి 100 కోట్ల రూపాయలు ఫండ్ తీసుకురావడం జరిగిందని తెలిపారు.వచ్చే అకాడమిక్ ఇయర్‌లోనే ఇంజనీరింగ్, లా నూతన విద్యాసంవత్సరం ప్రారంభం కాబోతోందని తెలిపారు. నేడు పాలమూరు విశ్వవిద్యాలయం లో జరిగే కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి ఇంజనీరింగ్, లా కళాశాల భవనాలకు త్వరలో శంకుస్థాపన చేస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిఇఓ రవీందర్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ఎంవిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, సియంఓ బాలుయాదవ్, ఎంఎంఓ శ్రీనివాస్ వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు , ప్రిన్సిపాల్స్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# మసక చీకటిలో ఇసుక దందా..!

- ఇసుక అక్రమ రవాణాను "మామూలు"గా తీసుకుంటున్న పోలీసు రెవెన్యూ అధికారులు...?
- ఇసుక సీజింగ్ పేరుతో రెవెన్యూ అధికారుల నాటకం..?
- సిసిఎస్ పోలీసులు దాడి చేసే ఇసుక ట్రాక్టర్లను పట్టేదాకా దాకా.. పెద్దమందడి పోలీసులు ఏమి చేస్తున్నట్లు..!
- పోలీస్ స్టేషన్‌లో లీకు వీరుడు
- గత కొన్నేళ్లుగా బదిలీ కాకుండా ఇక్కడే మకాం వేసిన కానిస్టేబుల్
- అక్రమ ఇసుక రవాణా. పందెం కోళ్ల ఆటలు. పేకాటరాయుళ్ల సమాచారం పోలీసుల మూమెంట్ ను అక్రమాలకు చేరవేస్తున్న కానిస్టేబుల్..?





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండలం లో ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతుంది ..ఏ అధికారి పోలీస్ స్టేషన్ కు ఎస్సైగా వచ్చిన ఇసుక అక్రమ రవాణా మాత్రం ఆగదు అన్న విధంగా కొనసాగుతుంది మసక చీకటిలో ఇసుక దందాను

మిగతా 2లో

- నిరంజన్ రెడ్డి హయాంలో వ్యవసాయం పండగలా సాగింది
- రైతులు మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దాకా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టేది లేదు
- బిఆర్ఎస్ కార్యకర్తలను వేధించే వారి అంటూ చూస్తాం
- రైతాంగ ప్రజా నిరసనసభలో మాజీమంత్రి హరీష్ రావు

## ఏనుముల రేవంత్ రెడ్డి కాదు..

# ఎగవేతల రేవంత్ రెడ్డి..







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలకు అమలు కానీ హామీల ఇచ్చి మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది తిరగకకుండానే రాష్ట్ర ప్రజల ఉసురు పోసుకుంటుందని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత హరీష్ రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు అని ఎగవేతల రేవంత్ రెడ్డి అని ఆయన ఎద్దేవా చేశారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతాంగ ప్రజా నిరసన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన హరీష్‌రావు రైతులను బిఆర్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. రైతులు మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేదాకా కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టేది లేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను వేధిస్తూ కేసులు బనాయిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలను. పోలీసులను వదిలిపెట్టేది లేదని తమ పార్టీ అధికారంలోకి వచ్చాక వారి అంతు చూస్తామని హరీష్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రైతుల హక్కుల కోసం రణం చేస్తున్న నిరంజన్ రెడ్డికి సంఘీభావం తెలిపిన రైతు, కార్మిక, కర్షక విద్యార్థి మహిళా లోకం. అన్నదాతను హరిగోసా పెడుతున్న, రైతులను చెప్పుతో కోడతామన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చెంప చెళ్లుమనిపించేలా కదలివచ్చిన వేలాదిరైతులు రైతాంగ ప్రజా నిరసన ద్వారా జెంగు సైరన్ మోగించాలన్నారు. రైతులు రుణ మాఫీ కాక రైతు భరోసా రాక,మద్దతు ధర లేక ,రైతు భీమా రాక నానవస్థలు పడుతున్న రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోశారు. మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి హయాములో వ్యవసాయం పండుగలాగ సాగిందని 1లక్ష పదివేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత నిరంజన్ రెడ్డి అని అన్నారు రైతులను, కార్మికులను కర్షకులను, మహిళలను, విద్యార్థులకు వాగ్దానాలు చేసి ఎగ్గోట్టిన రెవంతు రెడ్డి ఏనుముల రేవంత్ కాదని ఎగవేతల రేవంత్ అని అన్నారు. దేవుండ్ల మీద ఓట్లు అడిగినోల్లకు తిట్లు అంటూ కాంగ్రెస్ వ్యవహరిస్తుందని పదినెలల కాలములో ఇంత ప్రజా ఆగ్రహాన్నికి గురైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని రైతులకు ఇచ్చిన హామీలు, మహిళలకు ఇచ్చిన హామీలు, వయోవృద్ధులకు ఇచ్చిన హామీలు, యువతకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా మా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను వేధిస్తున్నారని వాళ్ళను తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారి సంగతి తెలుస్తామని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

మిగతా 2లో

## ఎగవేతల రేవంత్ రెడ్డి

**(మొదటిపేజీ తరువాయి)**

డాక్టర్. అంబేద్కర్ చౌరస్తా నుండి భారీగా సాగిన ర్యాలీతో బి.ఆర్.ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపింది ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ తో పాటు మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గువ్వల బాలరాజు వనపర్తి బి ఆర్ ఎస్ నాయకులు గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్ రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## దేశానికే మోడల్‌గా నిలుస్తుంది

**(మొదటిపేజీ తరువాయి)**

ప్రతిష్ఠాత్మకంగా సేకరిస్తున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రజల నుంచి సేకరించిన ప్రతి సమాచారాన్ని పకడ్బందీగా డేటా ఎంట్రీ చేయించేందుకు అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ అధికారులను నియమిందాలని మంత్రి సూచించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతికి కృషి జరగాలనే లక్ష్యంతోనే పేద ప్రజల వివరాలను సేకరిస్తున్నారని, వివరాల సేకరణ, నమోదు ప్రక్రియలు అధికారులు అత్యంత జాగ్రత్తగా పొందుపరచాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు హైదరాబాద్ సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ విద్యా ఉద్యోగ వివరాల స్థితిగతులను కుటుంబ యజమాని అందించిన వివరాల నమోదు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సజావుగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు మండల స్థాయి సిబ్బందికి శిక్షణ తరగతులను ఈరోజు నిర్వహించడం జరిగిందని, జిల్లా నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ కు ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిగా జిల్లాస్థాయి అధికారిని నియమించడం జరిగిందని శాంతి కుమారి తెలిపారు

## యాసంగి పంటల సాగుపై అవగాహన



**అలంపూర్ మేజర్ న్యూస్:** పంటల సాగుపై మంగళవారం రోజున అల్లంపూర్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఏం.సక్రియ నాయక్ అలంపూర్ మండలం బుక్కాపూర్ ఐదువేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమానికి హాజరై శాస్త్రజ్ఞుల చేత యాసంగి పంటల సాగులో మెలకువలు మరియు మొక్కజొన్న, సెనగ, పెసర, మినుములు, మరియు వేరుశనగ, తదితర పంటలలో యాజమాన్య పద్ధతిలో గురించి శాస్త్రజ్ఞులచే సూచనలు ఇవ్వడం జరిగింది .అనంతరం రైతులకు యాసంగి పంటలో సాగులో యాజమాన్య పద్ధతులు మరియు రసాయన ఎరువుల వాడకం సీజన్లో కావలసిన విత్తనాల లభ్యత తదితర విషయాల గురించి రైతులకు అవసరమా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు మహేశ్వర్ రెడ్డి లక్ష్మన్న వెంకట రాములు జయరాం రెడ్డి మరియు స్థానిక ఏవో నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరమైన పరిస్థితులకు ప్రజలు దూరంగా ఉండాలి

### - దీపావళి ప్రజల జీవితాలు నూతన వెలుగులు నింపాలి

### - దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** ఆరోగ్యానికిహాని కలిగించే ప్రమాదకరమైన టపాసులకు దూరంగా దీపావళి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించుకోలని కాంగ్రెస్ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. వెలుగుల పండుగ దీపావళిని నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని శు భాకాంక్షలు తెలియజేశారు. అయితే టపాసులను కాల్చే విషయంలో కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని అజాగ్రత్తగా ఉండి గాయాలపాలైన గాయాలపాలు కావద్దని సూచించారు. ఒక్కోసారి దీపావళి టపాసుల వల్ల కళ్ళు కోల్పోయిన వారు కూడా ఉన్నారన్నారు. అందుకే దీపావళి కి బాణాసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకొని, సేఫ్ దీపావళి పండుగ సంబరాలు జరుపుకోవాలని, అలాగే పర్యావరణానికి హాని కలిగించకుండా ఎకో ఫ్రెండ్లీ దీపాలతో, గ్రీన్ క్రాకర్స్‌ను కాల్చాలని పేర్కొన్నారు. టపాసులు కాల్చేటప్పుడు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలలో భాగంగా ముఖ్యంగా అత్యంత ప్రమాదకరమైన బాణాసంచా జోలికి వెళ్లొద్దని.. బట్టలు విషయంలో పట్టు బట్టలు, నైలాన్ వస్త్రాలు ధరించకుండా కాటన్ దుస్తులనే ధరించాలన్నారు. పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దలు పక్కనే ఉండి జాగ్రత్తగా వారితో కాల్పించాలన్నారు. ఆరోగ్యానికి హాని కలిగించే బాణాసంచా నుండి విడుదలయ్యే రసాయనాల కారణంగా ఊపిరితిత్తులపై దుష్ప్రభావం పడుతుందని, అందుకే జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.

## ఇసుక దందా..!

**(మొదటిపేజీ తరువాయి)**



అక్రమార్కులు కొనసాగిస్తు న్నారు.. పెద్దమందడి మండలం మణిగిళ్ళ వాగు నుండి వనపర్తి,కొత్తకోట చుట్టుపక్కల గ్రామాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు యదేచ్ఛగా రాత్రి పగలుపూట అనే తేడా లేకుండా అక్రమ రవాణా చేస్తున్న పోలీసు రెవిన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అనే ఆరోపణలు ఉన్నాయి. పోలీ సులు రెవెన్యూ అధికారులు ఇసుక అక్రమ రవాణాను మామూలుగా తీసుకుంటు న్నట్లు తెలుస్తుంది. ఒకపక్క జిల్లా ఎస్పీ ఆవుల గిరిధర్ అక్రమ ఇసుక రవాణా పై పోలీసు సిబ్బంది కఠిన చర్యలు తీసుకోవాలని పక్క ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆయా మండలాల్లో పనిచే స్తున్న పోలీసులు ఇసుక అక్రమ రవాణా ను అరికట్టే విషయంలో పెద్దగా చొరవ చూపడం లేదు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. దొంగకు తాళం చేతులు ఇచ్చినట్లుగా మణిగిల్ల వాగులో కొంతమంది ఇసుక అక్రమ రవాణా చేసే వారికి వాగులో ఇసుకను ఫిల్టర్ చేసేందుకు అవకాశం ఇస్తున్న అధికారులు ఇసుక సీజింగ్ పేరుతో కొత్త నాటకానికి తెరలేపుతున్నారు. మీరు ఇసుక దంపులు చేసుకోండి మేము సీజ్ చేస్తాం.. సీజ్ చేసిన ఇసుకను లీగల్ చేసేందుకు ఎంతో కొంత ఫైన్ ప్రభుత్వానికి చెల్లించి అక్రమ ఇసుక రవాణాకు అనుమతులు పొంది రాత్రి పగలు అనే తేడా లేకుండా రవాణా చేస్తున్నారు. అప్పుడు ఎప్పుడో మూడు నెలల క్రింద పెద్దమందడి మండలం బుగ్గపల్లి వాగు తండా సమీపంలో అక్రమ ఇసుక దంపులను సీజ్ చేసిన రెవిన్యూ అధికారులు వారం రోజుల్లో వాటికి అనుమతులు ఇచ్చి పూర్తి చేశారు. కానీ ఇసుక అక్రమ రవాణా దారులు అదే అనుమతులను సాకుగా చూపి రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ రవాణాలను కొనసాగిస్తున్నారు... ఇదంతా ఇలా ఉంటే పెద్దమందడి మండలంలో కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణా విషయంలో పెద్దమందడి పోలీసులకు సమాచారం తెలియ దంటే క్వశ్చన్ మార్క్ గాని మిగిలిన అంశం.. వనపర్తి నుండి సిసిఎస్ పోలీసులు బుగ్గపల్లి తండాలో దాడులు నిర్వహించి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను జెసిబిలను పట్టేదాకా వ్యవహారం వచ్చిందంటే పెద్దమందడి పోలీసుల పనితీరును అర్థం చేసుకోవచ్చు..! పెద్దమందడి పోలీస్ స్టేషన్లో పనిచేసే ఒకరిద్దరూ కానిస్టేబుల్స్ చాలాకాలంగా ఇక్కడే ఉద్యోగం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.. పెద్దమందడి మండలంలో పందెం కోళ్ల ఆటలు. పేకాట స్థావరాలు. అక్రమ ఇసుక దందా ఓ రేంజ్ లో కొనసాగుతుంటుంది ఈ సమాచారాన్ని అంతా పోలీస్ స్టేషన్లో పనిచేసే ఓ కానిస్టేబుల్ అక్రమార్కులకు నిర్వాహకులకు చేరవేస్తున్నట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి గతంలో ఇక్కడ పనిచేసే ఒక కానిస్టేబుల్ పందెం కోళ్ల ఆటలను ప్రోత్సహించినట్లు సోషల్ మీడియాలో వైరల్ కూడా అయింది.. సోమవారం రాత్రి పెద్దమందడి మండలం బుగ్గ పల్లి తండా సమీపంలో పెద్ద ఎత్తున ఫిల్టర్ ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం రావడంతో సిసిఎస్ సీఐ రాయిపాల్. ఎస్సై జయన్న. హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరెడ్డి. పి సీలు స్వామి. మురళి. సమరసింహారెడ్డిలు. సంయుక్తంగా దాడులు చేసి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టీఎస్ 32 టి 0117. టీఎస్ 32 టి 35 33. రెండు ట్రాక్టర్లతో పాటు మరో నెంబర్ లేని ట్రాక్టర్ ను డ్రైవర్లు శివకుమార్ హుస్సేన్ లను ట్రాక్టర్ల యజమాని రామన్ గౌడు రవి ల తోపాటు ఒక జెసిబి ని జెసిబి డ్రైవర్ భీమ్ సింగ్ యజమాని గోపి లను అదుపులోకి తీసుకుని కొత్తకోట పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

# నవంబర్ 5న బీసీ గర్జన : బీసీ మేధావుల వేదిక



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లాలో బిసి ఐక్యవేదిక నవంబర్ 5వ తేదీన బీసీ గర్జన నిర్వహిస్తున్నామని నాయకులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని రోడ్ అండ్ బిల్డింగ్ విశ్రాంతి గృహంలో బీసీ గర్జన నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, బీసీ కమిషన్ డిసెంబర్ రెండో వారంలోగా కులకైన పూర్తి చేస్తామని ప్రకటించి తగు కార్యాచరణ రూపొందించడం హర్షనీయం అని పేర్కొన్నారు నవంబర్ 8న జరిగే బీసీ కమిషన్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పర్యటనను బీసీలంతా విజయవంతం చేయాలని వారు అన్నారు. న్యాయవాది బెక్కం జనార్ధన్ మాట్లాడుతూ, బీసీలకు ఈ డబ్ల్యుఎస్ 10% రిజర్వేషన్ వల్ల జీవో నెంబర్ 29 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీవ్రమైన బీసీలకు అన్యాయం చేసిందని బిసి కులగనపైన చర్చించడానికి నవంబర్ 5 న మహబూబ్నగర్ పట్టణ కేంద్రంలో గ్రాన్ బీసీ గర్జన నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు. జి పాండురంగం మాట్లాడుతూ, బీసీల ఉన్న అన్ని కులాల వాళ్ళు వారి కులాల పరిస్థితి గురించి కమిషన్ దృష్టికి తీసుకు వెళ్లాలని దానికోసమే ఈ గర్జన వారన్నారు.లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ, బీసీలంతా ఒక తాటికి వచ్చి బీసీ గర్జనను విజయవంతం చేయాలని కోరారు. ఎన్ ప్రభాకర్ మాట్లాడుతూ, నవంబర్ ఐదు న సభకు ఐపిఎస్ రిటైర్డ్ అధికారి. చిరంజీవులు.ప్రముఖ మేధావి గౌరీ శంకర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్. మైత్రి యాదయ్య ,గోనెల శ్రీనివాస్, రామ్మోహన్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# నవంబర్ 8న, బీసీ కమిషన్ బృందం ప్రజాభిప్రాయ సేకరణ

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల నుండి అభ్యర్థనలు స్వీకరించేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ నేతృత్వంలోని సభ్యుల బృందం నవంబర్ 8 న మహబూబ్ నగర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించ నున్నట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో బి.సి.సంఘాల ప్రతినిధులతో బి.సి.కమిషన్ పర్యటన కమిషన్ విధి విధానాలు పై వివరించారు. నవంబర్ 8 కమిషన్ నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణలో బాగంగా హెల్ప్ డెస్క్,రిజిస్ట్రేషన్ టీమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.హెల్ప్ డెస్క్ కమిషన్ విచారణ, రిజిస్ట్రేషన్ ఫారం.లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆయా పార్టీలు, వివిధ %వ%సంఘాల నాయకులు, ప్రజలు తమ విజ్ఞాపనలను,వినతులను ఆరు సెట్లల్లో నోటరీ చేసిన అఫిడవిట్ సమర్పించాలని తెలిపారు.రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి టోకెన్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశం లో బి.సి.సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర పాల్గొన్నారు.

## పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రతాప్ కౌటిళ్యా కు డా.ఎ.పి.జె.అబ్దుల్ కలాం జాతీయ అవార్డు



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సి పి డి సి మెంబర్ రిటైర్డ్ లెక్చరర్ పాపులర్ సైన్స్ రచయిత డాక్టర్ ప్రతాప్ కౌటిల్య పాపులర్ సైన్సులో చేసిన కృషికి గాను డా.ఎ.పి.జె.అబ్దుల్ కలాం జాతీయ అవార్డ్ 2024.ను డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ ఫౌండేషన్ వారు మంగళవారం రవింద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో బహుకరించారు. ప్రతి ఏటా సైన్స్ ఫిక్షన్ మరియు సైన్స్ రచనల్లో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డు ను అందజేస్తారని తెలిపారు. డాక్టర్ ప్రతాప్ కౌటిల్య పాపులర్ సైన్సులో చేసిన కృషికి గాను ఈ మధ్యనే చెన్నై విద్యా భవన్లో గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని కూడా అందుకున్నట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్సీ బయో కెమిస్ట్రీ పూర్తి చేసి జెఎన్టియులో ఎంటెక్ బయోటెక్నాలజీలో చేరారు. కానీ సైన్స్ పట్ల ఆసక్తితో పాపులర్ సైన్సే ధ్యేయంగా హైదరాబాదులో చాలా సైన్స్ సెమినార్లు నిర్వహించాచన్నారు. ఆల్ ఇండియా రేడియోలో దాదాపు 100 దాకా సైన్స్ టాక్స్ ,అదేవిధంగా దూరదర్శన్లో కూడా కొన్ని సైన్స్ కార్యక్రమాలు రూపొందించారని తెలిపారు. అప్పటినుంచి ఇప్పటివరకు స్థానిక పత్రికలలో కొన్ని వందల వ్యాసాలు రాసి సైన్సు ప్రచారానికి పెద్దపీట వేశారు. డాక్టర్ మహీధర నలిని మోహన్ రావు, డాక్టర్ దేవరాజు మహారాజు, డాక్టర్ కేబి గోపాలం, డాక్టర్ నాగసూరి వేణుగోపాల్,, డాక్టర్ సర్వేశ్వర శర్మ, డాక్టర్ ఓలేటి పార్వతీశం వంటి దిగ్గజాలతో ప్రశంసించబడి వారితో కలిసి 90 దశకంలోనే చాలా సైన్స్ కార్యక్రమాలు నిర్వహించారన్నారు సీసీఎంబీ డైరెక్టర్స్ డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం డాక్టర్ మోహన్ రావు తో పాటు జన విజ్ఞాన వేదికలో కలిసి పనిచేసే వారి ప్రశంసలు పొందారు. సైన్స్ డాట్ కాం,సైన్స్ రచన,సైన్స్ నేచర్, సంతకం వంటి పాపులర్ సైన్స్ పుస్తకాలు ఇప్పటివరకు నాలుగు ముద్రించినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

సూర్య
www.suryaa.com



## లట్టుపల్లిలో ఆశా కార్యకర్తలకు రికార్డుల పంపిణీ



**బిజినాపల్లి మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు క్షేత్రస్థాయిలో ప్రతిరోజు నిర్వహిస్తున్న వివిధ ఆరోగ్య సేవలు వివరాలు నమోదు చేసుకొనుటకు ఆశ కార్యకర్త దినచర్య రికార్డులను మంగళవారం నాడు లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి. ఆలోచనా ఆశా కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఆమె మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న అన్ని రకాల సేవలను ఒకే రికార్డులో నమోదు చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన రికార్డులను ఒక్కొక్కరికి ఒకే రకపు ఐదు రికార్డ్స్ పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.అదేవిధంగా రికార్డు ఏ విధంగా పూర్తి చేయాలి విధివిధానాలను వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా నోడల్ పర్సన్ ఎస్.బాలమని,పర్యవేక్షకులు శశికళ, వైద్యులు డాక్టర్ తేజస్విని, డాక్టర్ మేఘనా రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు యాదగిరి, సలీం, నగేష్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, బొజ్జమ్మా, హెలెన్, జకీయా, జ్యోతి మంగనూరు, గంగారం లట్టుపల్లి, ఎర్రకుంటతండా ఆరోగ్య ఉప కేంద్రాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉండవల్లికి ఆర్టీసీ బస్సులు నడపండి

### - ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి మధు కుమార్



**అలంపూర్ మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని ఉండవెల్లి మండలం ప్రజలకు ఆర్టీసీ బస్సులు నడపాలని మంగళవారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ మురళి కృష్ణకు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు ఏం మధు కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకాన్ని జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని ఉండవల్లి మండల ప్రజలకు మరియు మహిళల కు కర్నూల్ వరకు రవాణా సౌకర్యం కల్పించి ఉద్యోగులు, నిరుద్యోగులు, నిత్యావసరాల నిమిత్తం నిత్యం, కర్నూల్ జిల్లాకు ఎంతో మంది వ్యాపారాలు చేసుకునే మండల పరిధిలోని గ్రామాల ప్రజల రవాణా సౌకర్యం కల్పించి అమలు చేయాలని డి.ఎం నీ కోరారు .ఆర్టీసీ డి. ఎం. సానుకూలంగా స్పందించి అతి త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొత్త బస్సులు డిపోలకి రాగానే అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. అని తెలిపారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సిసి రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ సత్యం తెలిపారు. మంగళవారం పట్టణంలోని 11వ వార్డు విద్యానగర్ కాలనీలో 22 లక్షలతో సిసి రోడ్డు, వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. నాణ్యతయుతంగా సకాలంలో పనులు పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహిద్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, కౌన్సిలర్ కుడుములు చైతన్య కిషోర్ రెడ్డి, భోజీ రెడ్డి, గోరటి శ్రీను, నూనె యాదమ్మ శ్రీను, నేరటి పద్మ చిన్న, మంజుల రాఘవేందర్, పిఎసిఎస్ ఛైర్మెన్ తలసాని జనార్ధన్ రెడ్డి, డైరెక్టర్ వెంకటయ్య, కాలని వాసులు కృష్ణమూర్తి, చంద్రకళ, దామోదర్ యాదవ్, నరేష్ చారి, వెంకటయ్య, నిరంజన్, జాన్, లక్ష్మణ్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## నేడు పశువులకు గాలికుంటు నివారణ టీకా

### - మండల పశువైద్యాధికారి డాక్టర్ డి మధు

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రంలో ఈనెల 30న బుధవారం రోజు ఉదయం8:30 గంటలకు ఆవులకు, ఎద్దులకు, బర్రెలకు గాలికుంటు నివారణ టీకా లు వేయనున్నట్లు మండల పశు వైద్య అధికారి డాక్టర్ డి మధు మంగళవారం తెలిపారు కాబట్టి పశువుల యజమానులు, రైతులు, పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## వైద్య సేవల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** వైద్య సేవల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ హెచ్చరించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో వైద్యాధికారులతో మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ధరూర్ మండలం ఉప్పేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంభవించిన మాతృ మరణాల పట్ల సంబంధిత వైద్యాధికాలతో సమీక్షించారు. ఉప్పేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంభవించిన మాతృ మరణాల పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచారు. ఇలాంటి ఘటనలు తిరిగి జరగకుండా జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు. ఉప్పేర వైద్యాధికారికి షోకాస్ నోటీస్ జారీ చేయాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. మరణాలకు ముఖ్య కారణం రక్తహీనత, రవాణా సదుపాయం లేకపోవడం వల్ల సంభవించినట్లు డాక్టర్లు కలెక్టర్ కు తెలియజేశారు. హైరిస్క్ కేసులను నిర్లక్ష్యం వహించకుండా వెంటనే ఉన్నత ఆసుపత్రికి రెఫర్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎంబిబిఎస్ డాక్టర్ల కొరత కారణంగా సమస్యలు తలెత్తుతున్నాయని, ఇందుకు అవసరమైన వైద్య అధికారుల నియామకాలు వెంటనే చేపట్టాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశాలు ఇచ్చారు. అత్యవసర సమయాలలో అంబులెన్స్ లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి సమయానుకూలంగా వైద్య సలహాలతో పాటు మంచి పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, ప్రోగ్రాం ఆఫీసర్లు ప్రసన్న రాణి, గైనకాలజిస్ట్ దమయంతి, ప్రైవేటు ఆసుపత్రిలో ఘనకాలజిస్ట్ లు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సర్వసాధారణమే

### - ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సేవలో ఉన్న ఉద్యోగులందరికి వయస్సు పరిమితి ముగిసిన అనంతరం ఉద్యోగ విరమణం అనేది సాధారణమేనని స్థానిక ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వంకేశ్వరం నిరంజన్ (ఎస్ఏ సోషల్) ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ కార్యక్రమానికి తాను సాధారణ రంగు దుస్తులతో రావడానికి ప్రధానకారణం, బాల్యమిత్రులు వంకేశ్వరం నిరంజన్, లక్ష్మయ్యలతో సహా నాగర్ కర్నూల్ లోని నేషనల్ హైస్కూల్లో చదువుకున్న ఇతర మిత్రులందరితో కలిసి ప్రశాంతంగా మాట్లాడుకోవడం వీలవుతుందని భావించి వచ్చానన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో పిల్లలకు మార్గదర్శిలా నిలిచినట్లుగానే, తరువాత కాలంలో సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగం కావాలని కోరారు. ఇది ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలా లేదని, ఓ ధనికుని పెళ్లి మహోత్సవంలా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, పాలమూరు యూనివర్సిటీ కళావేదిక చైర్మన్ రాఘవాచారి, జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, జిల్లా బిఆర్ఎస్ యువ నాయకులు నాగం శశిధర్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బోనాసి రామచందర్, సీనియర్ ఉపాధ్యాయులు, గురువు అబ్దుల్ ఖాన్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల నాయకుడు జెట్టి ధర్మరాజు మొదలైన వారు పాల్గొని మాట్లాడారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యాయులు, వంకేశ్వరం నిరంజన్ కుటుంబ సభ్యులు, సోదరీ సోదరులు, ఆత్మీయులు బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య యంత్రానికి జోగులాంబ ఆలయంలో విశేష పూజలు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మక అయోధ్య గర్భ గుడిలో ప్రతిష్టాపన చేసే 500 ఏళ్ల క్రితం నాటి శ్రీరామ యంత్రం కాంచి నుంచి అయోధ్య వెళ్ళే రథానికి గద్వాల్ జిల్లా బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికి 5వ శక్తిపీఠం జోగుళాంబ దేవాలయం దగ్గర ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం యాత్ర రథంలో కాంచిపీఠం ఉత్తర భారత ధర్మ ప్రచారకులు శ్రీ రామచంద్రన్ కి, యంత్ర పూజారి శివరామ్ గారికి బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి సన్మానం చేశారు. 500 ఏళ్ల కిందట అయోధ్యలో యంత్రం ధ్వంసమైన ఆలయ యంత్రం బ్లూ ప్రింట్ కంచి పీఠంలో ఉంచబడింది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత కంచి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారు నూతన శ్రీరామ యంత్రాన్ని రూపొందించి అయోధ్యకు పంపుతున్నారు. ఆ శ్రీరామ యంత్రం 45 రోజుల తర్వాత శతసహస్ర చండీ విశ్వశాంతి యాగంలో ఆ యంత్రాన్ని పూజించి అయోధ్య రామాలయ గర్భగుడిలో ప్రతిష్ఠిస్తారు. సుమారు వేల ఏళ్ల తర్వత ఈ కార్యమం ద్వారా ఆధ్యాత్మిక జగత్తులో పరమాద్భుత ఘట్టం అయోధ్యలో జరగనుంది అని తెలిపారు. ఈ కార్యమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి, అధికార ప్రతినిధి రాజగోపాల్, బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ శర్మ, కార్యవర్గ సభ్యులు నాగమల్లయ్య, నాగేశ్వర్ రెడ్డి, అధికార ప్రతినిధి ఈశ్వర్, అలంపూర్ మండల అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు నాగమద్దిలేటి, బీజేపీ నాయకులు మధురవాణి, రంగస్వామి, సుధాకర్ యాదవ్ , అర్చకులు విక్రాంత్ శర్మ, జానకిరామ్, పృథ్వి, భక్తులు తదిరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### -టియుసిఐ జిల్లా కార్యదర్శి బి నరసింహ



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి :** జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ఆటో స్టాండ్ దగ్గర నవంబర్ 5న హైదరాబాదులో ఆటో వర్కర్స్ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆటో కార్మికుల ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) జిల్లా కార్యదర్శి బి నరసింహ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆటో కార్మికులకు నెలకు 12,000 రూపాయలు ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని రోడ్డు సేఫ్టీ బిల్లును రద్దు చేయాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని నవంబర్ 5న హైదరాబాదులో ఆటో కార్మికుల సమస్యలపై జరిగే ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏ నరసింహ, తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు, సాబేరు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే పోలీస్ విధానం అమలు చేయాలి : సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రామ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని బెటాలియన్ కానిస్టేబుళ్ల పనిభారాన్ని పెంచుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను తక్షణమే ఉపసంహరించు కోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ మంగళవారం రోజు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయం, ఒకే పరీక్ష ద్వారా ఎంపికైనా కానిస్టేబుళ్లను తెలంగాణ స్పెషల్ పోలీసు విధానం(టీజీఎస్పీ), ఆర్మ్‌డ్ రిసీవ్డ్ విధానం(ఎఆర్) అంటూ తేడ చూపడం సరైన పద్ధతి కాదు, పక్క రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగానే ఒకే పోలీస్ విధానం వుండాలని పనిభారం పెరుగుతోందనీ, ఒత్తిడికి గురౌతున్నామనీ, నిరంతరాయంగా, కుటుంబానికి దూరంగా 26రోజులు పనిచేయాల్సి వస్తోందని కానిస్టేబుళ్ల ఆందోళనకు కారణమైన ఆ జీవో వెంటనే రద్దు చేయాలనీ అన్నారు. వెట్టి చాకిరీ చేస్తున్నా ప్రభుత్వం అదనపు బెనిఫిట్లు కూడా ఇవ్వడం లేదనీ, ఉన్నతాధికారులు ఇష్టం వచ్చినట్లు డ్యూటీలు వేయడం, ఇండ్లల్లో పని, వ్యవసాయ పనులు వంటివి కానిస్టేబుళ్ల దినచర్యలుగా వుంటున్నట్లు వార్తలు ఆరోపణలు వస్తున్నాయన్నారు. కానిస్టేబుళ్లను గౌరవప్రదంగా చూడాలన్నారు.

## స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి ఉషు పోటీలకు ఎంపికైన పేట విద్యార్థిని



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ స్టేడియంలో గ్రౌండ్లో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉషూ పోటీలలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్ తో శిక్షణ పొందుతున్న విద్యార్థినీ నందిని అండర్19 బాలికల – 44 కేజీల విభాగంలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఉషు పోటీలకు ఎంపికైంది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన నందిని నీ అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్,అబ్దుల్ నబి, కరాటే కోచ్ అశోక్, నరేందర్ తదితరులు అభినందించారు.

## శనివారం రోజు శ్రీ ఆంజనేయ స్వామి జాతర మహోత్సవం



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గన్రెడ్డి పల్లి గ్రామంలో 2వ తేదీన శనివారం రోజు శ్రీ ఆంజనేయ స్వామి జాతర మహోత్సవ కార్యక్రమం చేపట్టనున్నట్లు దేవాలయ పూజారికృష్ణమూర్తి, గ్రామ పెద్దలు తెలియజేశారు. శనివారం ఉదయం స్వామి వారి పల్లకి సేవ, జల్ది బిందె ఊరేగింపు అదేరోజు రాత్రికి రెట్టపట్ల కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. రెట్టపట్ల కార్యక్రమంలో మొదట ఇద్దరిని ఓడించిన వారికి ఒక తోలం వెండి ఉంగరం 5 టెంకాయలు, ఒక శాలువా, మొదట ముగ్గురిని ఓడించిన వారికి 5 తౌలాల వెండి కడియం ఒక టెంకాయ, ఒక శాలువా, తరువాత ఐదు మందిని ఓడించిన వారికి ఐదు తులాల వెండి కడియం ఒక టెంకాయ,ఒక శాలువా బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమం అందరు సద్వినియోగం చేసుకుని జాతర మహోత్సవం విజయవంతం చేయాలని, భక్తులందరు తీర్థ,అన్న ప్రసాదములు స్వీకరించి భగవంతుని కృపకు పాత్రులుకాగలరని గ్రామ పెద్దలు భక్తులు తెలియజేశారు.

## 500 కే సిలిండర్ సబ్సిడి పత్రాల పంపిణీ - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి



**దామర్ గిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీల్లో ఒకటి అయిన 500 కే సిలిండర్ సబ్సిడీ పత్రాలను లబ్ధి దారులకు దామర్ గిద్ద గ్రామ పంచాయతీ దగ్గర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు %ఎ% బాల్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది.లబ్ధి దారులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని హర్షం వ్యక్తంచేశారు. అలాగే ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు బర్ల ఆనంద్, తమ్మలి రఘు, ఊదరి నరసింహ, యువజన నాయకుడు తమ్మలి రంజిత్, పిడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనే లక్ష్యంగా సిలబస్ రూపకల్పన

- జాతీయ విద్యా విధానం -2020 ప్రకారంగా కరికులంలో సమూల మార్పులు
- విద్యార్థులకు సబ్జెక్టుతో పాటు నైతిక విలువలు నేర్పాలి - ఒరియంటేషన్ ప్రోగ్రాంలో వీసీ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో రాజనీతి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం డిగ్రీ స్థాయి పొలిటికల్ సైన్స్ కరికులం పై ఫార్మసీ కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానం 2020 అమలు కోసం డిగ్రీ సిలబస్ ను రివైజ్ చేసి ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కరి కులం మారుస్తామని, కోర్స్ పూర్తి అయిన వెంటనే ఉపాధి పొందే విధంగా చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు సమాజంలో ఏవిధంగా మెలగాలో నేర్పాలని, మహిళలను గౌరవించే విధంగా నైతిక విలువలు బోదించాలని అన్నారు. కీ నోట్ స్పీకర్ ప్రొ రామ్ రెడ్డి, కేంద్రియ విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ వారు మాట్లాడుతూ బోధన అనేది ఏక పాత్రభినయం కాదని, ద్విపాత్రాభినయం అని, మారుతున్న కాలానుగుణంగా రాజనీతి శాస్త్రంలో మార్పులను గమనించి, అధ్యయనం చేసి భవిష్యత్ తరాలకు అందించకపోతే, రాజనీతి సబ్జెక్టుకు మనుగడ లేదని అన్నారు. డాక్టర్ భూమయ్య మాట్లాడుతూ రాజకీయం మరియు పాలన అనేది సమాజంలో ముఖ్యమైన అంశాలు. రాజకీయాలు ప్రజల జీవితాలను ప్రభావితం చేసే విధానం, ప్రభుత్వానికి సంబంధించిన నిర్ణయాలు మరియు విధానాలు రూపొందించడం, అమలు చేయడం వంటి పనుల సమాహారంగా ఉంటుందని రాజకీయాలు ప్రజలు తమ సంక్షేమం కోసం అధికారాన్ని సాధించడానికి పోటీ చేసే ప్రక్రియ అని,పౌరులు రాజకీయాల్లో పాల్గొనడం, ఓటింగ్, నిరసనలు వంటి చర్యల ద్వారా ప్రభుత్వాలను ప్రభావితం చేయడం అని,పాలన ప్రభుత్వ సంస్థలు, నిబంధనలు, విధానాల అమలు ఉంటాయని, చట్టాల పై అవగాహన పెంచడం సమాజానికి ఎంతో అవసరం అని అన్నారు. కన్వీనర్ డాక్టర్ నాగం కుమారస్వామి మాట్లాడుతూ, డిగ్రీ సిలబస్ లో మారుతున్న కాలా అనుకున్న కొన్ని అంశాలను చేర్చాలని, సైన్స్ విద్యార్థులకు కూడా రాజనీతి శాస్త్రం అర్థమయ్యే విధంగా సరళంగా బోధించాలని, ప్రతి ఉపాధ్యాయుడు ఒక వ్యక్తిగతంగా లైబ్రరీని నిర్మించుకోవాలని, ఒక్కొక్క అంశాన్ని ఒక్కొక్క దృకోణం లో వివరించాలని, గాంధీజీ అంబేద్కర్ ల చరిత్ర లను, వివిధ కోణాలలో ఆవిష్కరించి, భవిష్యత్తు తరాలకు అందించాలని, గూగుల్ లో రిఫరెన్స్ బుక్స్ జర్నల్స్ ప్రాజెక్ట్ వర్క్స్ క్షుణ్ణంగా అధ్యయనం చేసి విద్యార్థులకు అందించాలని అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, చైర్మన్ డాక్టర్ చంద్ర కిరణ్, ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం నూర్జహాన్, కో–కన్వీనర్స్ డాక్టర్ విజయభాస్కర్ డాక్టర్ సోమేశ్, వివిధ డిగ్రీ పీజీ కాలేజ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డును సైన్స్ ఫిక్షన్ రచయిత ప్రతాప్‌కు బహుకరణ



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** పాపులర్ సైన్స్ ఫిక్షన్, సైన్స్ రచయిత డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యాకు ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డును సైన్స్ ఫిక్షన్ రచనల్లో ప్రతిభ కనబర్చినందుకు అందుకున్నారు. హైదారాబాద్ లోని రవీంద్రభారతిలో ప్రతియేటా చేపట్టే డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో మండలంలోని పాలెం గ్రామానికి చెందిన సైన్స్ రచయిత, డిగ్రీ కళాశాల సీపీడీసీ మెంబర్ డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యాకు నిర్వహకులు డాక్టర్ దోమన చిన్నారావు, డాక్టర్ అలపాటిలు అందజేసి మాట్లాడారు. పాపులర్ సైన్స్‌లో ఆయన చేసిన రచనలు ఎంతో ఆలోచనలను రేకెత్తించేవిగా, నూతన ఆవిష్కరణలకు మార్గదర్శంగా, రాబోయ్యే కొత్త తరాల శాస్త్రవేత్తలకు ఈయన సైన్స్ ఫిక్షన్ రచనలు ఎంతో ఉపయోగపడుతాయని కొనియాడారు. సైన్స్ లో రాబోయే రోజుల్లో మానవాళికి ఉపయోగపడే ఎన్నో రచనలు, ఆవిష్కరణ చేయాలని అభిలాషించారు. ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు అందుకున్న డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యాను మల్టీ జోనల్ ఉన్నత విద్యా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ డీఎస్ఆర్ రాజేందర్ సింగ్, కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు సునీత, ఎస్వీ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, గ్రామస్తులు అభినందించారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు : విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు ,సంగారెడ్డి జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 3 నుండి 5 వరకు నారాయణఖేడ్ లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర షూటింగ్ బాల్ క్రీడల్లో నారాయణపేట జిల్లా బాలుర జట్టులో మక్తల్ మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల అంబేద్కర్ నగర్ విద్యార్థులు సాయి తేజ, జయదీప్, చరణ్, ప్రశాంత్, రాజేష్, శివచరణ్, నవదీప్ పాల్గొని రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానం పొందిన విద్యార్థులకు మంగళవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్లోని జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు విశ్రాంత పిఈటి, బి.గోపాలం ,పాఠశాల ప్రిన్సిపాల్ రాములు ప్రశంసా పత్రాలు అందజేసి విద్యార్థులను అభినందించి, వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని,ఆరోగ్యవంతులుగా ఉంటారని, క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తామని బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ సబ్జెక్టులకు గణిత శాస్త్రమే మూలం

- త్వరలో కృత్తిమ మేధ కోర్సులు పియూలో ప్రారంభిస్తాం
- జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మంగళవారం పాలమూరు విశ్వవిద్యాలయం గణిత శాస్త్ర విభాగం ఆద్వర్యంలో లైబ్రరీ ఆడిటోరియం యందు టీజీ కాస్ట్ సౌజ్జన్యం తో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉపకులపతి శ్రీనివాస్ హాజరై, సైన్స్ సబ్జెక్టులు అన్నింటికీ మూలము గణిత శాస్త్రమేనని, గణిత శాస్త్ర విశ్లేషణ లేకుండా రీసెర్చ్ మనుగడ లేదని, త్వరలో కృతమ మేధా కోర్సులు ప్రవేశపెడతామని, మారుతున్న కాలానుగుణంగా గణితంలో విద్యార్థులు పట్టు సాధించాలని అన్నారు. ముఖ్య వక్త ప్రొఫెసర్ ప్రసన్న కుమార దేవన్గిరి యూనివర్సిటీ కర్ణాటక మాట్లాడుతూ, గణితశాస్త్రంలో కంప్యూటేషనల్ టెక్నిక్స్ ని ఏ విధంగా ఉపయోగించాలి, గణిత శాస్త్ర విద్యార్థులకు, బోధన రంగంలోనే కాకుండా పరిశ్రమ లో కూడా ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని, విద్యార్థులు గణితం అంటే భయపడకూడదని, కొంత శ్రమ పెడితే గణితం లో అద్భుత ఫలితాలు సాధించవచ్చునని, ప్రపంచంలో గణిత శాస్త్రం లో భారతదేశానికి మంచి పేరు ఉందని, లేటెస్స్, మ్యాథమెటికా, మాథమాటి, ల్యాబ్ ఫోనిక్స్ అనే సాఫ్ట్వేర్ను ఉపయోగించి, పరిశోధనలు కొనసాగించవచ్చునని, ఈ సాఫ్ట్వేర్ల అధ్యయనం కొరకు పియు విద్యార్థులకు ఒక వారం పాటు ఉచిత క్లాసులు నిర్వహిస్తానని అన్నారు. అనంతరము వ్యాసరచన ఉపన్యాస క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, చైర్మన్ డాక్టర్ చంద్ర కిరణ్, కన్వీనర్ డాక్టర్ రవీందర్ రెడ్డి, కో కన్వీనర్ డాక్టర్ మధు, కోఆర్డినేటర్స్ బి నాగరాజు, బి సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ భారతి, అశోక్ కుమార్, డాక్టర్ యాదగిరి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పిఆర్ఓ డాక్టర్ రవికుమార్, వివిధ పీజీ సెంటర్ల అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ లిస్టు విడుదల

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టో రల్ రోల్ -2025 కు సంబంధించిన ఓటర్ లిస్టు బిఎల్ఓల ద్వారా విడుదల చేసినట్లు ఏఆర్ఓ, ఆర్డిఓ శ్రీను మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో మొత్తం 245372 ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 123934, స్త్రీలు 121436, థర్డ్ జెండర్ ఇద్దరు ఉన్నట్లు ఏఆర్ఓ తెలిపారు. డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టో రల్ రోల్ లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే నవంబర్ 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని వాటిని డిసెంబర్ 24 వరకు సరి చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల సౌకర్యార్థం నూతన పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వెల్దండ మండలంలోని వెల్దండ గ్రామపంచాయతీ, కే స్లీతాండాలో 120 పోలింగ్ స్టేషన్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మరి గుంత తండా లో 122 పోలింగ్ స్టేషన్, మండల ప్రాథమిక పాఠశాల తిమ్మినేనిపల్లి లో 125 పోలింగ్ స్టేషన్, మండల ప్రాథమిక పాఠశాల కాంటోని పల్లిలో 156 పోలింగ్ స్టేషన్, కడ్తాల్ మండలంలోని గడ్డమీద తండా మండల ప్రాథమిక పాఠశాలలో 168, పెద్ద వేము లోని బావి తాండ ప్రాథమిక పాఠశాలలో 168, ఆమనగల్ మండలంలోని శంకర్ కొండ తండా ప్రాథమిక పాఠశాలలో 199, ప్రాథమిక పాఠశాల గౌరారం 211లో పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డిఓ శ్రీను నాయక్ పేర్కొన్నారు. ఓటర్లు గమనించాలని ఆర్డీవో కోరారు, అదేవిధంగా జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని శ్రీను నాయక్ తెలిపారు.

## టీటీడీ పాలకమండలి అదనపు ఇఓను తొలగించాలి : శివానంద స్వామి



**నారాయణపేట మేజర్ న్యూస్:** టీటీడీ పాలకమండలి అదనపు ఈవోగా వెంకయ్య చౌదరిని తొలగించి, అదనపు ఈఓగా ఐపీఎస్ అధికారిని నియమించాలని తిరుపతి పట్టణంలోని ప్రెస్ క్లబ్ వేదిక ద్వారా శివానంద స్వామి తెలియజేశారు.. ఆలయాల్లో ఆలయ నిబంధనలను పాటించని వారిని భక్తులకు సరైన ఏర్పాట్లను భక్తుల మనోభావాలను గౌరవించని వారిని తక్షణమే తొలగించాలని, తెలుగు ఉభయ రాష్ట్రాలలో మాత్రమే కాకుండా దేవాలయాల్లో పాలక మండలి సభ్యులుగా ఉండాలంటే తప్పకుండా సనాతన ధర్మ ఆచార వ్యవహారాలను తప్పక పాటించాలని అటువంటి వారికే బాధ్యతలను అప్పగించాలని శ్రీనివాసానంద సరస్వతి, శివానంద స్వామి తెలియజేయడం జరిగింది.

## ఎస్సీ ఉప కులాల సంఘం జిల్లా అధ్యక్షులుగా అత్తూరు అనంతస్వామి ఎన్నిక



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్సీ 57 కులాల( మోస్ట్ బ్యాక్వర్డ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ ) సంఘం మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులుగా అత్తూరు అనంతస్వామి ఎన్నికయ్యారు. ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆకుల రామచంద్రయ్య అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన సమావేశంలో 57 ఎస్సీ ఉప కులాల జిల్లా కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్లెల మల్లేష్, ఉపాధ్యక్షులు తూర్పాటి శ్రీనివాసులు, కోషాధికారి నర్సింలు, సహాయ కార్యదర్శి చెన్నకేశవులను నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును యధాతథంగా అమలు చేయాలని, ఆర్థిక, రాజకీయ, సామాజికంగా అత్యంత వెనుకబాటుకు గురైన 57 ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఉప కులాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. కార్యక్రమంలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు కోడిగంటి నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న వెంకటన్న, హోలియా దాసరి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కమ్మలి వెంకటేష్, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు సిరిగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అడివి సత్యారం గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి అనే వ్యక్తి మంగళవారం అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు తనిఖీలో పట్టుకున్నారు. ట్రాక్టర్ ను పరిశీలించి చూడగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండడంతో ట్రాక్టర్ ను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ట్రాక్టర్ ఓనర్, డ్రైవర్ రాజశేఖర్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అశోక్ బాబు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయకపోతే

# నిజాయితీగా నిలదీసి చేయించుకోండి

- నిబంధనలకు విరుద్ధంగా చేయని పనులకు కుట్టడం సరికాదు
- మున్సిపల్ చైర్మన్ కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడానికి కారణమేంటి..?
- మున్సిపల్ ఉద్యోగి ఎన్. జయరామ్ సాగర్






**కొత్తకోట మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులపైన చేయి చేసుకునే హక్కు ఎవరికి లేదని కొత్తకోట మున్సిపల్ 13వ అధికారి ఎన్. జయరామ్ సాగర్ అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయాలని మున్సిపల్ చైర్మన్ భర్త పొగకు విశ్వేశ్వర్ అధికారులపై ఒత్తిడి చేసి సాటి ఉద్యోగుల ముందు కొట్టడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగి జయరాం మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 13వ వార్డుకు చెందిన భాస్కర్ రెడ్డి ఇల్లు మోటేషన్ విషయంలో మున్సిపల్ చైర్మన్ భర్త విశ్వేశ్వర్ ఉద్యోగుల విధులలో కలుగజేసుకుని నిబంధనలకు విరుద్ధంగా చేయలెని పనులను మున్సిపల్ చైర్మన్ భర్త పేరు చెబితే చేయాలని ఒత్తిడి చేస్తూ దుర్భాషలాడి దాడికి కాల్పడ్డారని అన్నారు. స్త్రీ పురుషులు సమానమే అని భారత రాజ్యాంగం ద్వారా ప్రజా సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికల్లో గెలిచిన మహిళలకు అధికారం ఇవ్వకుండా ఆడవారు స్థానంలో , పేరు పెత్తనాల కోసం భర్తలు అధికారం చలాయించడం చట్ట విరుద్ధమని అన్నారు. ఉద్యోగులు తప్పు చేస్తే సామాన్య పౌరులు సైతం పై అధికారుల ద్వారా తగు చర్యలు తీసుకొని శిక్షిస్తున్నారన్నారు. అలాంటిది ఓ మాజీ జెడ్పిటిసి..మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయవలసిన మున్సిపల్ చైర్మన్ భర్త అకారణంగా ప్రభుత్వ ఉద్యోగిపై నీచాతి నిజమైన పదజాలంతో దుర్భాషలాడుతూ దాడికి పాల్పడడం తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అన్నారు. నిజాయితీగా పని చేసే ప్రజా ప్రతినిధులే అయితే గత ఐదేళ్ల కాలంలో మున్సిపల్ కార్యాలయంలో ఎందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. మున్సిపల్ కార్యాలయంలో మహిళా చైర్మన్ అధికారం కాకుండా కేవలం పురుషాహంకరంతో తమ ఆదిపత్యం చెలాయించుకోవడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. మొగినీ కొట్టి మూలాలు కొట్టినట్లు.. ప్రభుత్వ ఉద్యోగిని కొట్టి పోలీస్ స్టేషన్లో మున్సిపల్ ఉద్యోగి లంచగొండితనానికి పాల్పడ్డాడని ఫిర్యాదు చేయడంతో, ఉద్యోగి జయరామ్ మున్సిపల్ చైర్మన్ భర్త విశ్వేశ్వర్ పై ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేసినట్లుగా పేర్కొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై,శిక్షణ తరగతులు ప్రారంభించిన కలెక్టర్

### -ప్రతి మండల కేంద్రంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా వివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులను ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నమోదులు చేసేందుకు గణన అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పై అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం, సంబంధిత జిల్లా అధికారులు, ప్రధాన శిక్షకుడు డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అధికారులకు సూచించారు. సర్వే సేకరణకు మండల, గ్రామ స్థాయిలో ప్రణాళికలు రూపొందించి, ప్రతి ఇంటి సమగ్ర వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని ప్రభుత్వానికి సరైన వివరాలను రోజువారీగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు మండలానికి గ్రామానికి కేటాయించిన కోడ్ లను జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. కుటుంబ వివరాలు కొన్ని కోడ్ సంఖ్యలో రాయాల్సి ఉంటుందని, ప్రతి అంశం యొక్క కోడ్ ను స్పష్టంగా అర్థం చేసుకొని నమోదు చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేస్తూ సర్వే ప్రక్రియ లో తలెత్తే సమస్యలను పరిష్కరించాలని సూచించారు. తదుపరి పర్యవేక్షకులు మండల స్థాయిలో సర్వే లో పాల్గొననున్న ఎన్యూమరేటర్లుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. బుధవారం(రేపు) ప్రతి మండల కేంద్రంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి ఎన్యూమరేటర్లకు పూర్తి అవగాహన కలిగించాలని నవంబర్ 1, 2 తేదీలలో ఇంటింటికి స్టిక్కర్ అతికించే కార్యక్రమం పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కుటుంబ యజమాని పేరును కుటుంబ సభ్యులు వెల్లడించిన వారి పేరును మాత్రమే ఇంటి యజమానిగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ సభ్యులు వెల్లడించిన వివరాలను మాత్రమే నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లును సిద్ధం చేయాలని తెలిపారు.

## పియులో టేబుల్ టెన్నిస్ చెస్ క్రీడాకారుల ఎంపిక



**మహబూబ్ నగర్ పి యు మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయంలో టేబుల్ టెన్నిస్ పురుషుల మరియు చెస్ స్త్రీ పురుషుల విభాగంలో క్రీడాకారులను సౌత్ జోన్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు ఎంపికలను మంగళవారం నాడు నిర్వహించారు. యూనివర్సిటీ పిడి డాక్టర్ వై శ్రీనివాసులు వివరాలు తెలియజేస్తూ, ఎంపికైన క్రీడాకారులు విట్ వేలూరు మరియు వెల్ టెక్ చెన్నై మరియు గౌతమ్ యూనివర్సిటీలో జరుగు సౌత్ జోన్స్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు. టేబుల్ టెన్నిస్ పురుషుల విభాగంలో జాన్ పాల్, సాయికృష్ణ, సంతోష్ నాయక్, శ్రీకాంత్, బడేసాబ్, చెస్ స్త్రీల విభాగంలో- వై పూజిత, పి వైనిష్, బి హిమబిందు ,బి అనిత, హెచ్ సుస్మిత, చెస్ పురుషుల విభాగంలో- ఆకాష్ కుమార్ ,శివరాజ్, జితేందర్, హరీష్, వెంకటేష్ లు ఎంపికైనట్లు యూనివర్సిటీ పిడి తెలిపారు ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. డాక్టర్ సత్య భాస్కర్ రెడ్డి, డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ వై శ్రీనివాసులు, చెస్ కోచ్ హేమంత్, పిడిఆర్ శ్రీనివాసులు ,మన్యం ,శారద, నరేష్ లో పాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికీ పంట నష్టపరిహారం అందించాలి

### - రైతు సంఘం మాజీ మండల అధ్యక్షులు శంకర్ యాదవ్



**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన అర్హులైన రైతులందరికీ పంట నష్టపరిహారం అందించాలని రైతు సంఘం పదర మండల మాజీ అధ్యక్షులు శంకర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుచేసిన పత్తి, ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని దీనివల్ల రైతులు దిక్కుతోయని స్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్నో ఆశలతో ఖరీఫ్ పంటలను సాగు చేసుకో గ అతివృష్టి, అనావృష్టి కారణంగా పంటలు దెబ్బతిని దిగుబడి రా కా పంటల సాగు కోసం తెచ్చిన పెట్టుబడి మీద పడి రైతులందరూ అప్పులపాలవుతున్నారని ఆయన ఆరోపించారు, ప్రభుత్వ స్పందించి పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందించి ఆదుకోవాలని శంకర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి
### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని.. కష్ట పడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకావచ్చుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి అన్నారు. ప్రపంచ బాలికల దినాత్సవం సందర్భంగా గద్వాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళ వారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లుడుతూ.. చిన్న వయస్సులో పెళ్లి చేసుకొని ఇబ్బంది పడద్దని సూచించారు. చదివి తల్లి దంద్రులకు, పాఠశాలకు పేరు తీసుకు రావాలని కొరారు. తమ భవిష్యత్తు బాటగా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇన్ చార్జి హెడ్ మాస్టార్ విజయ లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన అనిశెట్టి వెంకటయ్య ఇటీవల మృతి చెందారు. మంగళవారం విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మిత్ర ఫౌండేషన్ సభ్యుల ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేశారు, ఆపదలో ఉన్న పేద ప్రజలకు మిత్ర ఫౌండేషన్ అండగా ఉండి తన వంతుగా కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## వెంకటేశ్వర పారామెడికల్ కళాశాలలో స్వచ్ఛ భారత్ పై అవగాహన సదస్సు
### -మిడ్జిల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శివ నాగేశ్వర్ నాయుడు
### -విద్యార్థులకు స్వచ్ఛభారత్ కిట్స్ పంపిణీ



**మిడ్జిల్ మేజర్ న్యూస్** :మిడ్జిల్ మండలానికి చెందిన సేవాలాల్ మహారాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడల శాఖ ( మై భారత్ ) ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ పై అవగాహన సదస్సు కార్యక్రమం స్థానిక వెంకటేశ్వర పారామెడికల్ కళాశాలలో లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మిడ్జిల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శివ నాగేశ్వర్ నాయుడు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ పరిసరాలు శుభ్రం చేసుకోవాలని ,తడి చెత్త పొడి చెత్త పై అవగాహన పెంచుకోవాలి అని ముఖ్యంగా మిడ్జిల్ స్వచ్ఛ్ భారత్ లో పరిశుభ్రత లో కేంద్ర రాష్ట్ర పురస్కారాలు అందుకొని స్వచ్ఛత లో ప్రజలను అవగాహన పరుస్తున్నాము అన్నారు. శివ లాల్ మారాజ్ యువజన సంఘం ఆధ్యక్షుడు లక్ష్మణ్ పవర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. యువత ప్రతి అదివారం స్వచ్ఛ్ భారత్ లో పాల్గొనాలి కోరారు . అనంతరం విద్యార్థులకు స్వచ్ఛ్ భారత్ కిట్స్ (డైరీ,టోపీలు,పెన్నుల) పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ ,కళాశాల అధ్యాపకులు, పెద్దగుండ్లతండా మాజీ ఉపసర్పంచ్ తిరుపతి రాథోడ్, రమేష్ నాయక్, కానిస్టేబుల్స్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి నారాయణ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి.లోని తన ఛాంబర్‌లో ముసాయిదా ఓటరు జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో విడుదలచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండే ప్రతీ ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. నవంబర్ 9, 10 వ తేదీలలో నిర్వహించే ప్రత్యేక క్యాంపెయిన్ తేదీలలో అన్ని పోలింగ్ బూతులలో బిఎల్వోలుఅందుబాటులో ఉంటారనీ ఆ సమయంలో నూతన ఓటర్ల నమోదు, చేసుకోవడానికి అవకాశం ఉంటుంది కావున అందరూ తప్పకుండా వినియోగించుకో గలరనీ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.వో వీరభద్రప్ప, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లను సన్మానించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ట్రెజరర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో పనిచేసే రెవిన్యూ అధికారులు ఇటీవల బదిలీ అయ్యారు. ఈ బదిలీలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న జాయింట్ కలెక్టర్ మెన్చు నగేష్ మెదక్ జిల్లాకు బదిలీ అయ్యారూ. మెదక్ జిల్లాలో పనిచేస్తున్న వెంకటేశ్వర్లు వనపర్తి జిల్లా జాయింట్ కలెక్టర్ ( రెవిన్యూ) గా బదిలీపై వచ్చి మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిని కలిసి జేసీగా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ట్రెజరర్ విశ్వనాథం వెంకటరమణ జెస్సి వెంకటేశ్వర్లను ఆయన చాంబర్లో కలిసి సాల్వాతో ఘనంగా సన్మానించి అభినందించారు.. అంతకుముందు బదిలీపై వెళ్తున్న జెసి నగేష్ ను కూడా సన్మానించారు

## అనారోగ్య బదీతురాలికి ఆర్థిక సహాయం



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన గుర్రం కళమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతుంది. మంగళవారం బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాయకులు కళమ్మను పరామర్శించి ట్రస్టు సహకారంతో రూ. 4 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలే రాజు పోలే కృష్ణయ్య, తక్కలపల్లి మల్లయ్య. పెరుమానుల సుధాకర్. కొప్పు జంగయ్య. నీరటి కృష్ణయ్య. మాజీ సర్పంచ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సి డి సి డైరెక్టర్ నాగరాజు ను సన్మానించిన చిన్ననాటి స్నేహితులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన దుంపగడ్డల నాగరాజు ఉమ్మడి పాలమూరు జిల్లా సి డి సి డైరెక్టర్ గా ఎన్నికైనందుకు చిన్ననాటి స్నేహితులు శాల్వతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మహేష్, దొరబాబు, ఆశన్న, మన్యం, విష్ణు, వెంకటేష్, వై. స్ భక్త రాజు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత పశు వైద్య శిబిరం



**అలంపూర్ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం నందు ర్యాలంపాడు గ్రామాలలో గాలికూంటూ వ్యాధినివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలంపూర్ మండల పశు వైద్య అధికారి డాక్టర్ శంకరయ్య మాట్లాడుతూ గాలికుంటూ వ్యాధి వచ్చిన పశువులలో నోటిలో, గిట్టల మధ్యలో పుండ్లు కావటం చోంగ కారటం, పశువు మేత తినకపోవటం, జ్వరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయని, ఈ వ్యాధి సోకిన పశువును మంద నుంచి వేరుచేసి చికిత్స అందంచాలని, ప్రతి రోజు నోటిని గిట్టలని పోటాష్యామ్ పర్మాంగానేట్ లోషన్‌తో కడగాలని, వ్యాధి సోకిన పశువుకు జొన్న సంకటి,జావా,వంటివి త్రాగిచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మండల పశు వైద్య అధికారి డాక్టర్ శంకరయ్య, జెవిఓ శ్రీశైలం, వెటర్నరీ అసిస్టెంట్లు యుగంధర్, శాంతి, ఓఎస్ ప్రకాష్, గోపాలమిత్ర ఠాగూర్ నాయుడు, స్వాములు, ప్రసాద్ గౌడ్, మల్లేష్, పశువైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగర్ దొడ్డి గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ,ఆలయం కమిటీ మాజీ ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి తండ్రి కీ.శే కొత్తమాలె లక్ష్మీరెడ్డి దశదిన కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలు వేసి నివాళులర్పించి తన ఆత్మ శాంతి కలగాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, నాయకులు భీమ్ రెడ్డి, నవీన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ఇంచార్జ్ ఏపీఎంగా మల్లేష్ బాధ్యతలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ఐకెపి ఇంచార్జ్ ఎపిఎంగా మల్లేష్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం పని చేస్తున్నా ఐకెపిఎపిఎమ్ రాజాపూర్‌కు బదిలీ కావడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా మహిళా సంఘాలను అభివృద్ధి పరచడానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అంతకుముందు ఎంపీడీవో కాళప్ప బాధ్యతలు చేపట్టిన ఇంచార్జ్ ఐకెపి ఏ పి యం మల్లేష్ ను సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసయ్య, సీసీలు నరేష్, బద్రు నాయక్, కేశవులు, కంప్యూటర్ ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో దూసుకెళ్లిన స్కూల్ బస్సు
### - తప్పిన పెను ప్రమాదం



**లింగాల, మేజర్ న్యూస్:** కాలువలోకి ఒక ప్రైవేట్ పాఠశాల కు చెందిన వాహనం కాలువలోకి దూసుకెల్లగా పెద్ద ప్రమాదం నుండి పిల్లలు సురక్షితంగా బయటపడ్డ సంఘటన మంగళవారం సాయంత్రం మండలంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే మండల కేంద్రమైన లింగాల లోని సెయింట్ పీటర్ ప్రైవేట్ పాఠశాల కు చెందిన వాహనం రాయవరం కొత్తచెరువు తాండ మార్గమధ్యంలో అదుపుతప్పి కాలువలోకి వేగంగా దూసుకెళ్లింది. అదృష్టవశాత్తు అందులో ప్రయాణిస్తున్న పిల్లలు సురక్షితంగా బయటపడడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇట్టి సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. కాలం చెల్లిన వాహనాలను వినియోగించ కుండ చూస్తూ ప్రభుత్వ నిబంధనలు అమలు అయ్యే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్** : గోపాలపేట మండల కేంద్రంలోని బంగారమ్మ గడ్డ కాలనీకి చెందిన కావలి శేషమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు అనారోగ్యంతో శేషమ్మ మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యశిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న నాయకులు చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య కేతపల్లి వెంకటయ్య కొంకలి కృష్ణయ్య శ్రీశైలం నాగరాజు తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కొన్నూరు తాండ వాసులు



**మదనాపురం మేజర్ న్యూస్** : మదనాపురం మండలం కొన్నూరు తాండ కు చెందిన వెంకటేష్ నాయక్ గుండె పోటు తో మృతి చెందడం జరిగింది. కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోవడం తో వెంకటేష్ నాయక్ కుటుంబం దిక్కు తోచని స్థితి లో ఉంది. మృతుని కుటుంబానికి మనోధైర్యం ఇచ్చి ఆర్థిక సహాయం రూపాయలు 24.000 అందించిన తాండ వాసులు. ఈ కార్యక్రమం లో పాండు నాయక్, శ్రీనునాయక్, పాండ్య, సంతోష్, రవి, రంజిత్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మఖ్తల్ లో కోర్ట్ కు బడ్జెట్ అనుమతుల మంజూరు న్యాయ కార్యదర్శికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే



**మక్తల్ మేజర్ న్యూస్** : పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పడుతున్న కోర్టుకు ఫైనాన్స్ క్లియరెన్స్ బడ్జెట్ అనుమతులు మంజూరు చేసిన సందర్భంగా.. న్యాయ కార్యదర్శి రేండ్ల తిరుపతి ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.. మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. తాజాగా జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సైతం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అతి కీలకమైన బడ్జెట్ అనుమతులు సైతం పొందడంతో ...కోర్ట్ ఏర్పాటు కు అన్ని అడ్డంకులు తొలగినట్లేనని, అతి త్వరలో కోర్టు ఏర్పాటు కాబోతోందని తెలిపారు. ఎమ్మెల్యే తోపాటు... మఖ్తల్ కు చెందిన లాయర్లు సైతం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా గోపాలకృష్ణ గురుస్వామి జన్మదిన వేడుకలు



**మదనాపురం మేజర్ న్యూస్** : మదనాపురం మండల కేంద్రానికి చెందిన గోపాలకృష్ణ గురుస్వామి జన్మదిన సందర్భంగా శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమూర్తి పాలక మండలి మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గిన్నె శ్రీనివాస్ రెడ్డి, కురుమూర్తి రాయ ఎత్తపోతల పథకం అధ్యక్షుడు రాజవర్దన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మద్దూరు మండలంలో సుడిగాలి పర్యటన చేసిన కాడా ప్రత్యేక డెవలప్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి







**మద్దూరు మేజర్ న్యూస్** : ఉమ్మడి మద్దూరు మండలం లోని మంగళవరం కొత్తపల్లి మండలంలో కొడంగల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, కాడా అధికారి వెంకట్ రెడ్డి కొత్తపల్లి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు ముఖ్యంగా కొత్తపల్లి మండలంలో ఉన్న 11 గ్రామాల్లో ప్రతి గ్రామంలో ఆయన పర్యటించారు మొదటగా భూనేడు గ్రామంలో ఐదు పాఠశాల అదనపు భవనాలు కావాలని కొత్తపల్లి మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి కోరడంతో క్షాడ అధికారి వెంకట రెడ్డి మంజూరు చేస్తామన్నారు అదేవిధంగా దుప్పటి గట్ లో గతంలో ఆంజనేయ స్వామి టెంపుల్ కి ఎండోమెంట్ కావాలని 10 లక్షలు కాంట్రిబ్యూషన్ అమౌంట్ కట్టగా అది పెండింగ్లో ఉంటే త్వరగా ఆ సమస్య పరిష్కరించాలని ఎండోమెంట్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు అదే విధంగా అంగన్వాడీ బిల్డింగ్ లేక కిరాయి ఉండగా రెండు కొత్త భవనాలు మంజూరు కి చేయిస్తామన్నారు ప్రత్యేకంగా నిడ్జింత గ్రామానికి పాఠశాల భవనాలు పరిశీలించి గ్రామంలో 5 అంగన్వాడి సెంటర్లు ఉండగా ఒక్కటి మోడల్ అంగన్వాడి స్కూలు మంజూరు చేస్తామన్నారు, అదేవిధంగా ఒకటి నార్మల్ అంగన్వాడి భవనం ఇస్తామని చెప్పారు, అదేవిధంగా గ్రామ నాయకులు గ్రంథాలయం కావాలని కోరాగ , మంజూరు చేస్తామన్నారు,ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియోజకవర్గం అయినటువంటి కొడంగల్ లో ప్రజల వద్దకే పాలన అంటూ కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ అధికారి వెంకట్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, నిడ్జింత గ్రామంలో, కే, సయప్పా, ఆఫ్రిన బేగం,గొల్ల,గుండప్ప,కు ఇంటి దగ్గరికి వచ్చి వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి మండల సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి,రమేష్ రెడ్డి, వెంకట్, చెన్నప్ప,శ్రీనివాస్ రెడ్డి రఘు,విజయ్, శ్రీనివాస్ రెడ్డి, క్రిష్ణయ్య,రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దు: ఎం రాంబాబు



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్** : వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజనవాడ జెడ్పీ . హెచ్, ఎస్ నందు మహిళా శిశు సంక్షేమ శాఖ , జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు డిహెచ్ డబ్ల్యు వారి ఆధ్వర్యంలో చైల్డ్ మ్యారేజ్ ప్రివెన్షన్ వీక్ అక్టోబర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం రాంబాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్టోబర్ చివరి వారం ను చైల్డ్ మ్యారేజ్ ప్రివెన్షన్ వీక్ గా ప్రకటించి వనపర్తి జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాల మరియు పాఠశాలల నందు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వనపర్తి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడంలో భాగంగా 18 సంవత్సరాలు నిండకముందు అమ్మాయికి 21 వ సంవత్సరాలు నిండకముందు అబ్బాయికి వివాహం చేయడం వల్ల వారి శరీరంలో వచ్చే మార్పులపై వారి అవగాహన కలిగి ఉండాలని అన్నారు, అదేవిధంగా జీవితంలో స్థిరపడడానికి బాల్యవివాహాలు అనేది అడ్డంకిగా మారుతుంది కాబట్టి బాలికల ఎదుగుదలకు మరియు వారి ఆరోగ్యం దృష్ట్యా బాల్య వివాహాలనేది అవరోధం. దానితోపాటు బాల్యవివాహాలు బాలికలకు జరగడం వల్ల వాళ్ళ శారీరక వృద్ధితో పాటు, భవిష్యత్తులో వచ్చే అవకాశాలను కోల్పోతారు. దానితోపాటు ఎవరికైనా 18 సంవత్సరాలు నిండకముందే బాల్య వివాహం చేయాలని ఒత్తిడి చేస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ ని సంప్రదించాలని తెలపడం జరిగింది. అదేవిధంగా సైబర్ క్రైమ్స్, డీహెచ్ఈడబ్ల్యూ సర్వీసెస్ వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిసిపిఓ రాంబాబు గారు, డి ఎ జి ఎ డబ్ల్యూ స్టాఫ్ సలోమి,జెండర్ స్పెషలిస్ట్, డిసిపి స్టాఫ్ నరేష్, రాజు సిహెచ్ఎల్ మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లాలో నవంబర్ 6 నుండి 18 వరకు నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక,ఆర్థిక,రాజకీయ మరియు కుల సర్వే)ను పకడ్బందీగా,ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా నిర్వహించేలా ఎన్యుమరేటర్ లు,సూపర్ వైజర్ లకు శిక్షణ నివ్వాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శిక్షణ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని, శిక్షణలో నేర్చుకున్న విషయాలను రేపు మండల స్థాయిలో ఎన్యుమరేటర్లకు , సూపర్ వైజర్ లకు శిక్షణ ద్వారా అవగాహన కల్పించాలని చెప్పారు. జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలని, సర్వే విషయాలను గోప్యంగా ఉంచాలని, ఎలాంటి తప్పులు లేకుండా సర్వే పక్కగా చేయాలని, ఏ ఒక్క విషయం తప్పిపోకుండా అన్ని వివరాలు సేకరించాలని తెలిపారు. వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కాగా నిర్వహించాలని చెప్పారు. సర్వే సందర్భంగా అన్ని వివరాలను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావు లు,డి.అర్..ఓ కె.వి.వి.రవి కుమార్,మండల కో ఆర్డినేటర్ లు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి...ఎస్.సూర్య మోహన్ రెడ్డి

### - మరికల్ పెద్ద చెరువులో చేప పిల్లలు వదిలిన మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కానుగంటి నారాయణ







**మరికల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య సహకార సంఘం సంక్షేమానికి, కార్మికులకు అండగా ఉంటుందని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.సూర్యమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మరికల్ మండల కేంద్రంలో మరికల్ పెద్ద చెరువులో మరికల్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కానుగంటి నారాయణ ఆధ్వర్యంలో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎస్.సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ మరికల్ పెద్ద చెరువులో 40 వేల చేప పిల్లలను వదలడం జరిగిందని అన్నారు. మత్స్య సహకార సంఘం సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపల టెండర్లకు రెండుసార్లు ఇవ్వడం జరిగిందని కానీ ఎవరు ముందుకు రాకపోగా చివరగా ఇద్దరు మాత్రమే టెండర్ కు వచ్చారని అందువల్ల కొంత ఆలస్యంగా చేపలు రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సంక్షేమ అధికారి సయ్యద్ అతికుర్ రహెమాన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బెలగంది వీరన్న, బీఆర్ఎస్ నాయకులు వీర బసంత్, మరికల్ పట్టణ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కానుగంటి నారాయణ, మత్స్య సహకార సంఘం నాయకులు బొంబాయి కొండన్న, పెంటమీది నరసింహులు, రఘు, పి.రామకృష్ణ, జంగిడి ఆంజనేయులు, సురిటి చంద్రశేఖర్, హచ్ శీను, ట్రైసన్ రఘు, హన్మంత్, కుర్మన్న, రాజు, మొగలయ్య, కాంగ్రెస్ నాయకులు హరీష్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** తాజాగా జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో మఖ్తల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల మంజూరుకు నిర్ణయం తీసుకున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలిసి ధన్యవాదాలు తెలిపారు. త్వరలో మక్తల్ లో150 పడకల ఆసుపత్రి, సమీకృత గురుకుల పాఠశాలలు, డిగ్రీ కళాశాల, మక్తల్ టు నారాయణపేట రోడ్డు విస్తరణ తదితర అంశాలకు సైతం ఫైనాన్స్ క్లియరెన్స్ ఇప్పించాలని ఎమ్మెల్యే కోరగా.. సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కోర్ట్ ఏర్పాటు కు ఫైనాన్స్ అనుమతులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గం లో పరిశ్రమల ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులను సైతం ప్రస్తావించగా... త్వరలోనే వాటికి సైతం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందని చెప్పారు. కేవలం ఏడాది కాలంలోనే మఖ్తల్ లో పలు అభివృద్ధి పనులను మంజూరు చేయించుకున్నామని,గతంలో ఇలాంటి పరిస్థితి లేదని అన్నారు.

## నేడు బిఆర్ఎస్ పార్టీ సంబరాలను జయప్రదం చేయండి

### బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు



**మక్తల్ మేజర్ న్యూస్ :** కరెంటు చార్జీలను పెంచి ప్రజలపై 18బీ500 కోట్ల విద్యుత్ చార్జీలను భారాన్ని ప్రజలపై మోపాలనే రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాల ను ఈ ఆర్ సి ముందు బిఆర్ఎస్ పార్టీ అభిప్రాయాన్ని స్పష్టం చేయడంతో దానిని స్వీకరించి ఆపినందుకు పట్టణ కేంద్రంలో నేడు ఉదయం 10 గంటలకు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వరంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ సంబరాలను గ్రామాల, మండలాల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరై బిఆర్ఎస్ పార్టీ సంబరాలను జయప్రదం చేయాలని చిన్న హనుమంతు కోరారు.

## జడ్చర్లలో.. జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికలు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి క్రీడల్లో భాగంగా జడ్చర్లలోని బాదేపల్లి బాయ్స్ జెడ్పిహెచ్ఎస్ లో జిల్లా స్థాయి బాలబాలికల కబడ్డీ జట్లను మంగళవారం ఎంపిక చేశారు. కబడ్డీ అండర్ -14 బాయ్స్ అండ్ గర్ల్స్, అండర్ -17 బాయ్స్ అండ్ గర్ల్స్ ఎంపికలకు జిల్లాలోని సుమారు 700 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరిలో నుండి ఉమ్మడి జిల్లా స్థాయికి క్రీడాకారులను ఎంపిక చేసినట్టు, త్వరలోజరగబోయే ఉమ్మడి జిల్లా టోర్నమెంట్ కం సెలక్షన్ కి పంపించనున్నట్టు ఎస్జీఎఫ్ సెక్రటరీ డా.ఆర్ . శారదాబాయి తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం ఇబ్రహీం , పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న బంగ్లా స్వాతి లక్ష్మి కాంత్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బి.వెంకట్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బంగ్ల స్వాతి లక్ష్మికాంత్ రెడ్డి దంపతులు, వెంకటరెడ్డి కుటుంబసభ్యులని పరామర్శించి ఓదార్చారు. ఇట్టి కార్యక్రమంలో జంగంరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ శ్రీ భగవంత్, గణేష్ రెడ్డి, అనంత్ రెడ్డి, రవీందర్ రెడ్ట్, వెంకటయ్య, రాజి రెడ్డి గారు, బి. అనంత్ రెడ్డి, టి.వెంకట్ రెడ్డి, మురళీగౌడ్, టి. శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణిలో పిర్యాదు తో రేషన్ షాపుల సమస్యకు పరిష్కారం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం లో సోమవారం జరిగిన ప్రజావాణిలో కార్యక్రమంలో తండాలలో రేషన్ డీలర్ ను ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చ ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తూ డిమాండ్ చేయడం జరిగింది. దాని ఫలితంగానే మంగళవారం రోజున తండాల యొక్క సమస్యను పరిష్కరించే%శీ%దుకు మిడ్జిల్ మండల తహసిల్దార్ పులి రాజు స్పందించి ,సీనియర్ అసిస్టెంట్ నరసింహ ని పెద్ద గుండ్ల తాండ గ్రామపంచాయతీ పరిధిలోని మర్లబాయి తండా లో విచారణ కొరకు పంపియడంతో తండవాసుల యొక్క సమస్యను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా బీజేపీ గిరిజన మోర్చ నరేష్ నాయక్, బద్రు నాయక్, రమేష్ నాయక్ , మున్యా , రవి,తాండవసూలు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

### - ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లా మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నత అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సీ, ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగు పరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులతో మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల, జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేసి వారి సేవలను తీసుకోవచ్చని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, జడ్పీ సీఈఓ కాంతమ్మ, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి సరోజ, బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, మత్స్య శాఖ అధికారి షకీలా భాను, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పము, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంక, రవాణా శాఖ అధికారి వెంకటేశ్వరరావు, గద్వాల మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ పాలకమండలికి ఐపీఎస్ అధికారిని నియమించాలి

### - తిరుమల పుణ్యక్షేత్రంలో శివానంద స్వామీ




**కొత్తకోట మేజర్ న్యూస్ :** టీటీడీ పాలకమండలి అదనపు ఈవో వెంకయ్య చౌదరిని తొలగించి అదనపు ఈఓగా ఐపీఎస్ అధికారిని నియమించాలని శివానంద స్వామి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన శివానంద స్వామి బృందం తిరుపతి పట్టణంలోని ప్రెస్ క్లబ్ వేదిక ద్వారా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టీటీడీ పాలకమండలి అదనపు ఈవో వెంకయ్య చౌదరిని తొలగించి అదనపు ఈఓగా ఐపీఎస్ అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని దర్శించుకునే భక్తులు ఆలయ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. హిందూ సాంప్రదాయాలకు విరుద్ధంగా భక్తుల మనోభావాలను కించపరిచే విధంగా ప్రవర్తించవద్దని.. ప్రవర్తించిన వారిని ప్రోత్సహించు వారిని ఆలయాలనుంచి తొలగించి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలన్నారు. ప్రపంచ మానవాళికి ప్రసిద్ధిగాంచిన తిరుమల క్షేత్రం యొక్క సంస్కృతి సాంప్రదాయాల ప్రాధాన్యత భక్తులకు ఏమాత్రం లోపించకుండా స్వామి వారి సేవలు కొనసాగించాలన్నారు. తెలుగు ఉభయ రాష్ట్రాలలోని ప్రతి దేవాలయంలో పాలకమండలి సభ్యులుగా ఉండాలంటే తప్పకుండా సనాతన ధర్మ ఆచార వ్యవహారాలను తప్పక పాటించాలని అన్నారు. అటువంటి వారికే ఆలయాల బాధ్యతలను అప్పగించాలని ఉభయ రాష్ట్ర పాలకమండలిలను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసానంద సరస్వతి, శివానంద స్వామి , వేద పాండిత్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష

**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్ :** అధిక మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారుడికి న్యాయమూర్తి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించారని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. అయ్యప్ప మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల 1వటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహబూబ్నగర్ పట్టణానికి చెందిన వరాల మహేష్ తండ్రిపేరు కుర్మన్న, వయస్సు:38సం, వృత్తి: వెల్డింగ్ వర్క్,హనుమాన్ పురా మహబూబ్ నగర్ వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతుంటే పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా పట్టుకున్నారు.పరీక్షలో సదరు వాహనదారుడికి 315 శాతం హల్కహాల్ సేవించినట్లు వచ్చింది.దీంతో మంగళవారం ప్రత్యేక జ్యుడీషియల్ కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి ఆర్.శశిధర్ వాహనదారుడికి రూ.2 వేల జరిమానాతో పాటు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్టు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య తెలిపారు. వాహనదారుడిని పోలీసులు జిల్లా జైలుకు తరలించారు.

## జోరుగా కొనసాగుతున్న శ్రీ కురుమూర్తి జాతర ఏర్పాట్ల పనులు

### - జాతర మైదానంలో వెలుస్తున్న పలు దుకాణాలు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** నవంబర్ 2 నుంచి ప్రారంభం కానున్న పల్లె జాతర కు తరలివచ్చే భక్త జనానికి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఉండేందుకు దేవస్థాన సిబ్బందితోపాటు వివిధ శాఖల అధికారులు జాతర ఏర్పాట్లు పనులను ముమ్మరంగా చేపడుతున్నారు.జాతరలో మురుగునీరు నిలబడకుండా ఉండేందుకు కాల్వ లలో చెత్తను తొలగిస్తున్నారు.ఉద్దాల గుండు వద్ద పిచ్చి మొక్కలు తొలగిస్తూ ,నేలను చదును చేస్తున్నారు.మరుగుదొడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు కూలీలతో పనులు చేపడుతున్నారు.భక్తులకు మంచినీటి వ్యవస్థ పనులను పూర్తి చేస్తున్నారు.జాతరకు వెళ్లే వివిధ గ్రామాల రహదారులకు ఇరువైపులా ముళ్ళపదలను, పిచ్చి మొక్కలను తొలగింపు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.జాతర ఏర్పాట్ల పనులలో దేవస్థాన సిబ్బంది, అధికారులు బిజీగా చేపడుతున్నారు. జాతర మైదానంలో వే లుస్తున్న దుకాణాలు శ్రీ కురుమూర్తి స్వామి జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారస్తులు జాతర మైదానంలో తమ దుకాణాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.భోజన హొటల్స్, మిఠాయి దుకాణాలు, ఫాన్సీ దుకాణాలు, చిన్నారులకు ఆటవిడుపుగా ఉండే రంగులరాట్నాలు ఏర్పాటు చేస్తున్నారు .జాతర పనులను ఎప్పటికప్పుడు దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తో పాటు పాలకమండలి సభ్యులు పర్యవేక్షిస్తున్నారు.





## కళ్యాణి లక్ష్మి చెక్కుల పంపిణీ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కె.టి దొడ్డి మండల సంబంధించిన లబ్ది దారులకు కళ్యాణి లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు , మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కౌన్సిలర్ దౌలు, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, నాయకులు చక్రధర్ రావు,ఉరుకుందు, శేఖర్ రెడ్డి, రాజేష్, తిమ్మారెడ్డి యుగంధర్ గౌడ్, వెంకటన్న గౌడ్, నవీన్ రెడ్డి, ఆంజనేయులు, హరిప్రసాద్ రెడ్డి, నాగేంద్ర యాదవ్, చంద్రశేఖర్, తిమ్మప్ప, గోపి గోపాల్ రెడ్డి, అమరేష్, సత్యనారాయణ, రంగారెడ్డి, రామకృష్ణ, తిక్క టిచర్ గోవిందు, నాసిర్, ఖాజా శేఖర్ రెడ్డి పవన్ రెడ్డి, రంగస్వామి, వీరేష్, ఎంఆర్ఓ, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు విడుదల

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** 2025 కు సంబంధించిన డ్రాఫ్టు ఓటర్ లిస్టు ను బి ఎల్ఓల ద్వారా విడుదల చేసినట్లు ఏఆర్ఓ, ఆర్డిఓ శ్రీను నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో మొత్తం 245372 ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 123934, స్త్రీలు 121436, థర్డ్ జెండర్ ఇద్దరు ఉన్నట్లు ఏఆర్ఓ తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే నవంబర్ 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని వాటిని డిసెంబర్ 24 వరకు సరి చేయడం జరుగుతుందని ఆర్డిఓ పేర్కొన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల సౌకర్యార్థం నూతన పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వెల్దండ మండలంలోని వెల్దండ గ్రామపంచాయతీ, కే స్లీతాండాలో 120 పోలింగ్ స్టేషన్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మరి గుంత తండా లో 122 పోలింగ్ స్టేషన్, మండల ప్రాథమిక పాఠశాల తిమ్మినేనిపల్లి లో 125 పోలింగ్ స్టేషన్, మండల ప్రాథమిక పాఠశాల కాంటోని పల్లి లో 156 పోలింగ్ స్టేషన్ , కడ్తాల్ మండలంలోని గడ్డమీద తండా మండల ప్రాథమిక పాఠశాలలో 168, పెద్ద వేము లోని బావి తాండ ప్రాథమిక పాఠశాలలో 168, ఆమనగల్ మండలంలోని శంకర్ కొండ తండా ప్రాథమిక పాఠశాలలో 199 , ప్రాథమిక పాఠశాల గౌరారం 211లో పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డిఓ శ్రీను నాయక్ పేర్కొన్నారు. ఓటర్లు గమనించాలని ఆర్డీవో కోరారు, అదేవిధంగా జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని శ్రీను నాయక్ తెలిపారు.

## ఉచిత చేప పిల్లల పథకాన్ని సద్వినియోగపరచుకోవాలి

### - జిల్లా మత్స్యశాఖ అధికారిని రజిని



**లింగాల, మేజర్ న్యూస్:** మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం ను సద్వినియోగపరుచుకోని మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని జిల్లా మత్స్యశాఖ అధికారిని రజిని సూచించారు. ప్రభుత్వం వందశాతం సబ్సిడీపై అందిస్తున్న చేప పిల్లల పంపిణీ కార్యక్రమం మంగళవారం అప్పాయి పల్లి గ్రామంలో నిర్వహించారు. అప్పాయి పల్లి గ్రామ మత్స్య పరిశ్రమ సహకార సంఘానికి 1,12,500 చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు కులవృత్తులను ప్రోత్సహించాలనేది ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. మత్స్యకారులు ఆర్థిక స్వలాంభాన సాధించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మత్స్య సహకార సంఘం సొసైటీలకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు సైదులు, ఉపాధ్యక్షులు యాదగిరి సలేశ్వరం, శ్రీకాంత్, రాహుల్, సైదులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో డ్రోన్ సర్వేతో మాస్టర్ ప్లాన్

### - జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో గద్వాల మున్సిపల్ పరిధిలో డ్రోన్ సర్వే చేసి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు.బిమంగళవారం కలెక్టరేట్ ఆవరణలో డీటీసీపీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ బి.ఎస్ కేశవులు, మున్సిపల్ అధికారులు, సర్వే ఆఫ్ ఇండియా అధికారు లతో పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగంగా, మున్సిపాలిటీ సమస్యలు లేకుండా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని అన్నారు. భవిష్యత్ తరాలకు డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంచడమే లక్ష్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకంలో భాగంగా జిఐఎస్ ఆధారిత ప్రణాళిక కోసం ఎంపికైన తెలంగాణలోని 20 మునిసిపాలిటీలలో ఒకటైన గద్వాల మునిసిపాలిటీలో డిజిటల్ మాస్టర్ సర్వే చేయడం కోసం సెలెక్ట్ చేసినట్లు తెలిపారు. గద్వాల మున్సిపాలిటీకి సంబంధించిన మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వేను లేటెస్ట్ టెక్నాలజీ, డ్రోన్ కెమెరాల సహాయంతో పూర్తిగా వివరాలతో తయారుచేస్తున్నామని అన్నారు.ప్రతిదీ చిత్రాలతో విభాగాల వారీగా సేకరించి బేస్ మ్యాప్‌లను తయారు చేస్తారన్నారు. డ్రోన్ సర్వేల ద్వారా సేకరించిన ఖచ్చితమైన మ్యాపింగ్‌తో భవనాలు, రహదారులు, నీటి వనరులు, పార్కులు, మురుగు వ్యవస్థలు వంటి మౌలిక వసతుల స్థితిని పరిశీలించి, వాటి నిర్వహణ,అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించవచ్చని అన్నారు.కంప్యూటర్లో డ్రోన్ సర్వే పద్ధతులను పరిశీలించారు. డ్రోన్ ఎలా పని చేస్తుందో, మునిసిపాలిటీని మొత్తం స్థలాన్ని ఎలా కవర్ చేస్తుందో, ఆ డేటాను ఎలా ప్రాసెస్ చేస్తారో, డ్రోన్ సర్వేలో అందులో ఉన్న సమాచారాన్ని ఎలా వినియోగించాలో వివరంగా తెలుసుకున్నారు. ఈ మాస్టర్ ప్లాన్ సర్వే సాయంతో గద్వాల్ పట్టణం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీటీసీపీ అడిషనల్ డైరెక్టర్ రమేశ్‌బాబు, మున్సిపల్ కమిషనర్ దశరథ్, టౌన్ ప్లానింగ్ అదికారి కుర్మన్న, సర్వే ఆఫ్ ఇండియా అధికారులు, డీటీపీసీ అధికారులు, మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కుప్రాముఖ్యత పై యువతకు అవగాహన కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ విజయెందిర బోయి




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఓటు హక్కు ప్రాముఖ్యతపై యువతలో అవగాహన కల్పించి అర్హులైన వారిని ఓటర్ గా నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఓటరు ముసాయిదా జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఓటర్ ముసాయిదాను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అక్టోబర్ 29 నుండి నవంబర్ 28 వరకు నూతనంగా ఓటరు నమోదు, ఏవైనా మార్పులు చేర్పులతో పాటు ఓటరు జాబితాలో అభ్యంతరాలపై ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ స్థాయిలో ఏజెంట్లను నియమించే దిశగా జాబితాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్ నమోదు,ఓటర్ జాబితా లో మార్పులు,చేర్పులు చేసుకొనేందుకు నవంబర్ 9, 10 తేదీలలో ఓటర్ నమోదుకు బూత్ స్థాయిలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరుగా నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు చేసుకోదలచిన వారు ఫారం-8 ద్వారా అదేవిధంగా ఫారం-6 ద్వారా నూతన ఓటరుగా నమోదుకై దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన

### - డిఇఓ గోవిందరాజులు



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధించేందుకు జిల్లాలో 1:3 నిష్పత్తి ప్రకారం ఎంపికైన స్పెషల్ ఎడ్యుకేషన్ బీఈడీ కలిగిన 116 టీచర్ల ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ ప్రక్రియలను మంగళవారం ప్రారంభించగా 96 మంది ఉపాధ్యాయులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకున్నారని తెలిపారు. మరో 20 మంది ఉపాధ్యాయులు హాజరు కావలసి ఉందని, బుధవారం డీఈఓ కార్యాలయంలో వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు. వెరిఫికేషన్ జాబితాను రాష్ట్ర విద్యాశాఖకు చేరవేయడం జరుగుతుందని, రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే నియామక పత్రాలను అందజేయడం జరుగుతుందని గోవిందరాజులు తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456